# బీమ్ ఫైబర్ ఇక 'యాక్ట్ ఫైబర్‌నెట్'

విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్: హైదరాబాద్‌లో బహుళ జనాదరణ పొందటమేగాక మెజారిటీ వాటాతో మార్కెట్ లీడర్‌గా ఉన్న బీమ్ ఫైబర్‌ను అట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (యాక్ట్) విలీనం చేసుకుంది. దాంతో దీని పేరు 'యాక్ట్ ఫైబర్‌నెట్'గా మారింది. ఆప్టికల్ ఫైబర్ ఆధారిత ఇంటర్నెట్ టెక్నాలజీలో అగ్రగామి, వైర్డ్ బ్రాండ్ విభాగంలో దేశానికి నాల్గవ అతిపెద్ద ఇంటర్నెట్ సర్వీసు ప్రొవైడర్‌గా ప్రస్తుతం యాక్ట్ అలరారుతోంది. ప్రస్తుతం దక్షిణా దికే పరిమితమైన ఈ యాక్ట్ సంస్థ ఈ విలీనంతో దేశవ్యాప్త సర్వీస్ ప్రొవైడర్‌గా మారనుంది. ఈ సందర్భంగా యాక్ట్ గ్రూప్ సిఇఓ బాల మల్లాది మాట్లాడుతూ యాక్ట్ ఫైబర్‌నెట్‌గా మారడం ఓ మలుపురాయి అని అన్నారు. దేశంలో ఇంటర్నెట్ బాగా వినియోగిస్తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి. ప్రస్తుతం నాలుగు లక్షల మంది వినియోగదారులకు సేవలందిస్తున్నారు. దక్షిణాదిలో ఆరున్నర లక్షల మంది వినియోగదారులు ఉన్నారు. భవిష్యత్తులో తమ సేవలను మరింత విస్తరిస్తామన్నారు. బీమ్ టెలికామ్ ప్రై.లి. యాక్ట్ యొక్క అనుబంధ సంస్థ. 2009లో యాక్ట్ దీన్ని స్వాధీనం చేసుకుంది. అయినా వేరు వేరు పేర్లతోనే ఇవి నడుస్తున్నాయి. నాటి నుంచి కూడా ఈ గ్రూప్ అత్యాధునిక సాంకేతికత




వినియోగంలో అగ్రగామిగా ఉంది. అత్యుత్తమ వృత్తి నైపుణ్యాలు గల బృందం నిర్వహణలో ఉంటూ హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో వినియోగదారులకు ఉత్తమ సేవలందిస్తోంది. ఇప్పుడు యాక్ట్ హైదరాబాద్‌లో టెల్కోల తరువాత అతిపెద్ద ఏకైక వైర్డ్ బ్రాడ్‌బాండ్ సర్వీస్ ప్రొవైడర్‌గా మారింది. ఈ నూతన బ్రాండ్ వేగవంతమైన, నిలకడతో కూడిన అద్వితీయ ఇంటర్నెట్ అనుభూతిని అందిస్తుంది. 200 జిబి రిటైల్ విభాగంలో కంపెనీ తన ఫ్లాగ్‌షిప్ ఉత్పాదన 'ఇన్‌క్రెడిబుల్ 100 ఎంబిపిఎస్'ను ప్రవేశపెట్టింది. 5, 20, 100 ఎంబిపిఎస్‌ల ఈ నూతన ప్లాన్స్ ఆరంభ ధర రూ.650. ప్రస్తుతం 4 & 15 ఎంబిపిఎస్‌లలో ఉన్న వారు 5&20 ఎంబిపిఎస్‌లలోకి ఆటోమెటిక్‌గా ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అప్‌గ్రేడ్ అవుతారు. ఎంటర్‌ప్రైజ్ విభాగంలో అన్ని ప్లాన్స్ కూడా టారిఫ్‌లో ఏ విధమైన మార్పులు లేకుండానే ప్రస్తుత స్పీడ్‌ల నుంచి అధిక స్పీడ్‌లకు, అధిక డేటా లిమిట్స్‌కు మారుతాయి. ఫ్లాగ్‌షిప్ ఎంటర్‌ప్రైజ్ ఉత్పాదన 'బీమ్ ఫైబర్ 11000'ను విప్లవాత్మక 1 టిబి (టెరాబైట్)తో కంపెనీ ప్రవేశపెట్టింది. ప్రస్తుత నూతన వినియోగదారులు అధిక డేటా లిమిట్స్ మెరుగైన బ్రాండ్‌బాండ్ అనుభూతిని పొందేందుకు ఇది వీలు కల్పిస్తుందని బాలమల్లాది తెలిపారు.